ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 16.03.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మధువా ధర్మమేళాలో పాల్గొన్న భక్తులందరికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలియ చేశారు.

2. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తనఖా పెట్టిన ఆస్తుల మూల్యాంకనం ఇప్పటి నుండి కఠినంగా ఉండేలా ప్రభుత్వం నిర్థిష్టమైన చర్యలు చేపట్టిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

3. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో 2 లక్షల 19 వేల మంది ప్రజలు భారత్ కు తరలివచ్చారని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

4. బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరాఖండ్‌లలో పలు చోట్ల ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వర్షాలు పడే అవకాశం వుందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

-----------------------------

**PM-MATUA MELA**

బీజేపీ సీనియర్ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధువా ధర్మమేళాలో పాల్గొన్న భక్తులందరికి సామాజిక మాద్యమ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. పూర్ణ బ్రహ్మ శ్రీశ్రీ హరిచంద్ ఠాకూర్ జయంతితో ఈ వేళ ముడి పడి ఉండడం వల్ల ఆన బోధనలతో స్ఫూర్తి పొందడానికి ప్రజలకు మంచి అకాశమని మోదీ అన్నారు., ప్రజల గౌరవం, సమానత్వం,

సమాజాభివృద్ధి, నీతి, సామరస్యం కోసం ఆయన భక్తి మార్గంలో ఒక ఉద్యమమే నడిపి తరతరాలుగా ప్రజల్లో స్ఫూర్తిని నింపారని మోదీ కొనియాడారు. ఈ మథువా సంస్కృతి మనకున్న వారసత్వ సంప్రదాయాలను ప్రతిబింభించడమే కాకుండా లోతైన ఆధ్యాత్మిక శక్తిని, సమాజ స్పృహను చాటుతుందని సమసమాజ భారత్ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది మోదీ అన్నారు. ఈ మథువా సంస్కృతి, సంక్షేమం, సాధికారతే లక్ష్యంగా పని చేస్తుందని మోదీ అన్నారు.

**NSD**

-----------------------------

**LS-NIRMALA DEBT RECOVERY**

బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తనఖా పెట్టిన ఆస్తుల ముల్యాంకనం ఇప్పటి నుండి కఠినంగా ఉండేలా ప్రభుత్వం నిర్థిష్టమైన చర్యలు తీసుకుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు, ఈరోజు లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో లిఖితపూర్వక సమాధానం ఇస్తూ తనఖా పెట్టిన ఆస్తుల అంచనాకు గాను, బ్యాంకులు ఆర్థిక సంస్థలకు రిజర్వు బ్యాంకు మాస్టర్ ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. దీని కోసం కఠినమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానం అందుబాటులో ఉందని ఆమె అన్నారు. సంబంధిత సంస్థలు ఆస్తుల ముల్యాంకనం బోర్డు ఆమోదించిన విదానాన్ని కలిగి ఉండాలని పారదర్శకత కోసం బహిర్గతం చేయాలని ఆర్బీఐ సూచించింది. అర్హత గల అధికారులు ఆస్తుల మూల్యాంకనం చేస్తారని అలాంటి అధికారులను ఎం ప్యానెల్ చేయనున్నట్లు తెలిపారు. ఆర్థిక సంస్థలు, బ్యాంకుల విషయంలో 50 కోట్ల రూపాయలు హెచ్ఎఫ్ సీల విషయంలో 75 లక్షలు మించి విలువైన ఆస్తులు ఉంటే కనీసం రెండు స్వతంత్ర నివేదికలను పొందాలని ఆర్బీఐ సూచించింది. వేలం ప్రక్రియలో పారదర్శకత, సామర్థ్యం కోసం దేశ వ్యాప్తంగా రుణ రికవరీ ట్రిబ్యూనల్స్ అన్ని వేలం పాఠలను ఈ వేలం ద్వారా నిర్వహించాలని ఆర్బీఐ సూచించింది.

**S/B – NIRMALA**

**NSD**

-----------------------------

**RS-NAIDU WEST ASIA FLIGHTS**

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో 2 లక్షల 19 వేల మంది ప్రజలు భారత్ కు తరలివచ్చారని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ రోజు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ... భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ గగన తలం అందుబాటులో ఉన్నప్పుడు మన విమాన సంస్థలు ప్రజలను తీసుకొస్తున్నాయని తెలిపారు. ఆయా దేశాలతో 24 గంటలు సంప్రదిస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పశ్చిమాసియా యుద్ధ వాతావరణం కారణంగా భారత్ కు చెందిన 4 వేల 300 విమానాలు విదేశీ సంస్థలకు చెందిన 1100 విమానాలు రద్దైనట్లు తెలిపారు.

**NSD**

------------------------------

**JAISHANKAR-ARMENIA**

ఇరాన్ లో ఉన్న 550 భారత పౌరులను సురక్షితంగా భారత్ కు తరలించడంలో సహకరించిన ఆర్మేనియా ప్రభుత్వానికి ప్రజలకు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ జైశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి విపత్కర సమయంలో వారు తోడ్పాటును అందించడం ప్రశంసనీయమని జైశంకర్ అన్నారు.

**NSD**

------------------------------

**గవర్నర్ ప్రసంగం**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించామని, రాష్ట్ర తలసరి ఆదాయం 4.18లక్షల రూపాయలకు చేరిందని ప్రకటించారు. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్నారు.

**S/B - GOVERNOR**

**DESK**

------------------------

**RAJYASABHA**

బీహార్, ఒడిశా, హర్యానాలోని 11 రాజ్య సభ స్థానాలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతోంది. బీహార్ లోని ఐదు రాజ్య సభ స్థానాలకు, ఒడిశా లోని నాలుగు స్థానాలకు, హర్యానాలోని 2 రాజ్య సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. రాజ్య సభకు ఇప్పటికి 26 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 10 రాష్ట్రాల్లోని 37 రాజ్య సభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలకు గత నెలలో ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది.

**NSD**

-----------------------------

**REV. INTER-MINISTERIAL BRIEFING**

ఎల్పీజీ క్యారియర్ శివాలిక్ ఈ సాయంత్రం భారత్ కు చేరుకుంటుందని ఓడ రేవుల షిప్పింగులు జలమార్గల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సిన్హా ఈ రోజు తెలిపారు. పశ్చిమాసియా యుద్ధ వాతావరణం నేపథ్యంలో నిర్వహించిన మంత్రిత్వ శాఖ సమావేశంలో సిన్హా మాట్లాడుతూ... భారత నౌకా నందాదేవి రేపు చేరుకుంటుందని అన్నారు. అలాగే యూఏఈ నుండి వస్తున్న భారత కేరీయర్ జాగ్ లాడికి వెజల్ దాదాపు 81 వేల టన్నుల ముడి చమురును కలిగి ఉందని సురక్షితంగా యుఏఈ నుండి బయలుదేరిందని రాజేష్ సిన్హా అన్నారు.

**BYTE- RAJESH SINHA**

పెట్రోలియం సహజయ వాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సుజాత శర్మ దేశంలో ముడి చమురు నిల్వలు సరిపడా ఉన్నాయని  వాటిని శుద్ధి చేసే కర్మాగారాలు అత్యంత సమర్థవంతంగా పని చేస్తున్నాయని అన్నారు. గత నెలలో 53 శాతం ఉన్న చమురు నిల్వలు ఇప్పుడు 72 శాతానికి పెరిగాయని ఆమె అన్నారు.

**BYTE- SUJATA SHARMA**

ఇరాన్ లోని దాదాపు 90 మంది బారతీయులు భూమార్గం ద్వారా ఆర్మేనియాలోకి ప్రవేశించారని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు. మొదట 90 మంది భారతీయులు అజర్ బైజాన్ లోకి భూ మార్గం ద్వారా ప్రవేశించారని వీరి కదలికలను టెహ్రాన్

లోని భారత రాయబార కార్యాలయం నిశితంగా పరిశీలిస్తుందని జైశ్వాల్ అన్నారు. గత కొన్ని రోజులుగా టెహ్రాన్ లో ఉన్న విద్యార్థులను సురక్షితమైన నగరాలకు భారత రాయబార కార్యాలయం సమర్థవంతంగా తరలించగలిగిందని జైశ్వాల్ తెలిపారు.

**BYTE-RANDHIR JAISWAL**

**NSD**

**------------------------------**

**EVE RS - BILL**

ఈరోజు రాజ్య సభలో అప్రప్రియేషన్ బిల్లు 2026 పై చర్చ జరిగింది. ఈ బిల్లు ద్వారా 2025-26 సంవత్సరానికి గాను భారత సంఘటిత నిధి నుండి అదనపు మొత్తాలను చెల్లించడానికి అధనంగా నిధులను కేటాయించడానికి వెసులుబాటు ఉంది. ఈ బిల్లును గత వారం లోక్ సభ ఆమోదించిన సంగతి తెలిసిందే... పశ్చిమాసియా ఉద్రిక్తతల మధ్య దేశంలో ఎల్పీజీ సరఫరా హర్మూజ్ నది మూసి వేయడం వంటి అంశాలను కాంగ్రెస్ శక్తిసింగ్ గోహెల్ రాజ్య సభలో లెవనెత్తారు. అలాగే డీలర్లు రైతులను యూరియాతో పాటు నానో యూరియాను కొనుగోలు చేయమని బలవంతం చేస్తున్నారని ఇది తప్పనిసరి కాదని ఆయన విమర్శించారు.

**NSD**

**------------------------------**

**IMD WEATHER**

బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరాఖండ్‌లలో కొన్ని ప్రాంతాలలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం కురుస్తుందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలలో కూడా రేపటి వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. బీహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, దేశంలోని ఈశాన్య ప్రాంతాలలో రాబోయే రెండు మూడు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని IMD తెలిపింది.

**NSD**

**------------------------------**

**ELECTION**

అస్సాం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ ఈ రోజు విడుదలైంది. అస్సాం, కేరళం, పుదుచ్చేరి, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే దశలో జరుగుతాయని, పశ్చిమ బెంగాల్‌లో మాత్రం పోలింగ్ రెండు దశల్లో జరుగుతుందని భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. అస్సాం, కేరళం, పుదుచ్చేరిలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగుతుందని, తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహిస్తారు. ఈ నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు మే 4న జరుగుతుంది.

**NSD**

-----------------------------

**GAURAV** **DP-I**
**16.03.2026**
**PM-MATUA MELA**

Senior BJP leader and Prime Minister Narendra Modi has extended greetings to all devotees and participants of the Matua Dharma Mela. In a social media post, Mr Modi noted that this occasion is associated with the Jayanti of Purna Brahma Shree Shree Harichand Thakur, whose thoughts and teachings continue to give strength and hope to several people. Mr Modi said that they awakened a powerful movement for dignity, equality and devotion and inspired generations to walk the path of righteousness, harmony and collective upliftment. The Prime Minister noted that the rich and vibrant traditions of the Matua culture reflect a deep spiritual strength and an unbreakable commitment to equality. He added that it significantly enriches the social fabric of the nation. Mr Modi further added that over the past decade, central government has been deeply committed to the welfare, empowerment and dignity of the Matua community.

**SAKLEN/1306**

**GK::DIVYA** **DPP** **16.03.2026**
**RS-NAIDU WEST ASIA FLIGHTS**

Minister for Civil Aviation K Ram Mohan Naidu has said that over two lakh 19 thousand people have travelled to India amid the conflict in West

Asia. Replying to supplemetaries in the Rajya Sabha today, Mr Naidu informed that safety of operations remains the topmost priority and whenever the airspace was available, the carriers operated. He said, there is 24x7 communications with the air regulators of the concerned countries and whenever there was a slot to operate, Indian carriers operated. The Minister said, due to the closure of airspace in West Asia, Indian carriers cancelled over four thousand three hundred flights and over 11 hundred flights were cancelled by foreign carriers.

**(BYTE : RAM MOHAN NAIDU)**

**<><>ANUPAM/ANAND/1343**

**GK::DIVYA DPP 16.03.2026**

**LS-NIRMALA DEBT RECOVERY**

Finance Minister Nirmala Sitharaman has said that the government has taken concrete measures to ensure rigorous and uniform assessment of mortgaged assets by banks and financial institutions. Replying to supplementaries in the Lok Sabha during Question Hour today, Ms Sitharaman said that master directions have been issued by the Reserve Bank of India RBI to Banks and Financial Institutions on the assessment of mortgaged assets. She said, a strict Standard Operating Procedure SOP is in place for that. The Minister said, RBI has directed these regulated entities to have a Board-approved policy in place for the valuation of properties, including collaterals accepted for their exposures. She said, the valuation is done by professionally qualified independent valuers. The Minister said that the Banks and Housing Finance Companies HFCs are also required to empanel professionally qualified independent valuers for conducting such valuations. She said, Banks and Financial Institutions shall obtain a minimum of two independent Valuation Reports in respect of properties valued above a certain threshold like 50 crore rupees in case of banks and 75 lakh rupees in case of HFCs. Ms Sitharaman said, to ensure transparency and efficiency in the auction process, Debt Recovery Tribunals across the country have been directed to ensure that all auctions by the Tribunals are conducted only through e- auctions. She said, in order to ensure that listing and auction of properties take place in a seamless manner, a portal namely e-bikray platform was made operational in February, 2019. The Minister said, the portal has been comprehensively revamped to provide a state-of-the-art integrated platform for listing and

auction of properties under the SARFAESI Act, 2002 and the RDB Act, 1993. She said, this revamped portal namely BAANKNET has been launched in January last year.

**<><>ANUPAM/DIPENDRA/1307**

**SANJIO EP-I**

**16.03.2026**

**REV. INTER-MINISTERIAL BRIEFING**

Special Secretary at the Ministry of Ports, Shipping and Waterways Rajesh Kumar Sinha today informed that the LPG carrier Shivalik will be reaching this evening. Addressing at the Inter Ministerial Briefing on Recent Developments in West Asia in New Delhi, **Mr Sinha informed that the Indian vessel Nanda Devi will arrive tomorrow.** He said that documentation, and priority berthing have been arranged at the port to ensure no delay in the discharge of cargo by **LPG carrier Shivalik today**. He added that an Indian flagged vessel Jag Laadki which sailed from the UAE is safely on route to India. Mr Sinha informed that the vessel is carrying about 81 thousand tonnes of Murban crude oil. He also said that all Indian seafarers in the Persian Gulf area are safe and no incident has been reported in the last 24 hours.

**(BYTE- RAJESH SINHA)**

Joint Secretary at the Ministry of Petroleum and Natural Gas Sujata Sharma informed that Crude oil is available in sufficient quantity and all refineries are operating at their highest capacity across the country. She added that petrol pumps are functioning normally and no dry outs are reported anywhere. The Joint Secretary also informed that Deliveries made through Delivery Authentication Code have increased from 53 percent last month to 72 percent now. She said inspections are being conducted to prevent black marketing and hoarding.

**(BYTE- SUJATA SHARMA)**

Ministry of External Affairs Spokesperson Randhir Jaiswal said that around 550 Indian nationals in Iran have crossed into Armenia through land border. He added that 90 Indian nationals nationals from Iran have crossed over into Azerbaijan through the land border and these movements were facilitated by the Indian embassy in Tehran. Mr Jaiswal also informed that the Indian Embassy continues to be fully functional amid difficulties. He

said, for the last few days, they have also been able to relocate students who were outside Tehran to cities which are safer for them.

**(BYTE-RANDHIR JAISWAL)**

**<><>BHANU/1601**

**SAJIO::HC** **EPP**

**16.03.2026**

**EVE RS - BILL**

The Rajya Sabha has taken up discussion on the Appropriation bill 2026. The Bill seeks to authorise payment and appropriation of certain further sums from and out of the Consolidated Fund of India for the services of the financial year 2025-26. Lok Sabha has already passed the bill last week.

Beginning the discussion Shaktisinh Gohil of Congress raised the issue of LPG supply in the country in the wake of conflict in West Asia and the closing of the Strait of Hormuz. He also raised the issue of mandatory use of nano urea alleging that farmers are being forced by dealers to buy nano urea along with fertilizers.

**ANUPAM/ANAND/DIPENDRA/ MAIL/ 1527**

**GAURAV** **EP-I**

**16.03.2026**

**JAISHANKAR-ARMENIA**

External Affairs Minister Dr S Jaishankar thanked the Government and the people of Armenia for facilitating the safe evacuation of over 550 Indian nationals from Iran so far. In a social media post, Dr Jaishankar also appreciate their support in these challenging times.

**SAKLEN/1127**